## సాధారణ సర్వ సభ్య సమావేశపు నోటీసు

విజయవాడ నగరపాలక సంస్థ సాధారణ సర్వ సభ్య సమావేశము, ఎజెండాలో పొందుపరచిన అంశములను చర్చించుటకుగాను ది: 30-10-2009 శుక్రవారం ఉదయం గం.10.30 ని.లకు విజయవాడ నగరపాలక సంస్థ సభా హాలు నందు జరుగును. కావున సభ్యులందరు హాజరు కాగోరుచున్నాను.

నగరపాలక సంస్థ కార్యాలయము, విజయవాడ, తేది: 22-10-2009.

సెక్రటరీ,
విజయవాడ నగరపాలక సంస్థ.

## ఎజెండా

1/174- ది.06-08-2009 గురువారము ఉదయం గం.10.30 ని.లకు జరిగిన సాధారణ సర్వ సభ్య సమావేశము తీర్మానములను ధృవపర్చుట గురించి.

2/175- విజయవాడ మునిసిపల్ కార్పోరేషన్ చట్టములోని 122వ సెక్షన్ ననుసరించి వార్డు మెంబర్లచే వేయబడిన ప్రశ్నలు.

3/176- విజయవాడ నగరపాలక సంస్థ పరిధిలో వ్యాధులు ప్రబలకుండా ఓపెన్ డెఫికేషన్ నియంత్రించుటకుగాను, విస్తృతముగా మోడరన్ టాయిలెట్స్ బి.ఓ.టి. (బిల్డ్ ఆపరేట్ ట్రాన్స్ఫర్) ప్రాతిపదికపై నగరములోని 18 ప్రదేశాలలో మోడరన్ టాయిలెట్స్ నిర్మాణం గావించుటకు టెండర్లు పిలవడమైనది. అందులో సీల్డు టెండర్లు పిలువగా మెస్సర్స్ టాయిలెట్స్ అండ్ టాయిలెట్స్ ప్రైవేట్ లిమిటెడ్, న్యూ ఢిల్లీ సాయి శానిటేషన్ సోషల్ సర్వీస్ ఆర్గనైజేషన్, స్వస్తిక్ శానిటేషన్ వెల్ఫేర్ సొసైటీ మరియు స్నేహ స్కావెంజర్ వర్కర్స్ వెల్ఫేర్ సర్వీస్ సొసైటీ వారలు టెండర్లను దఖలుపరచియున్నారు. 11 ప్రదేశములలో టాయిలెట్స్ నిర్మించుటకు టెండర్లు వచ్చియున్నవి.

పై టెండరుదారులలో అనుభవము రీత్యాను టెండరు నియమ నిబంధనల ప్రకారము టెండరుదారులు వారియొక్క ఆనుభవము, సాంకేతిక నైపుణ్యము మరియు సంస్థ యొక్క ఆస్తి అప్పుల స్టేట్మెంట్ను సమర్పించవలసియున్నది. మెస్సర్స్ టాయిలెట్స్ అండ్ టాయిలెట్స్ ప్రైవేట్ లిమిటెడ్, న్యూ ఢిల్లీ వారు పై మూడు అంశములను తెలుపు స్టేట్మెంట్లతో టెండర్లను దాఖలుపరచినారు. మెస్సర్స్ టాయిలెట్స్ అండ్ టాయిలెట్స్ ప్రైవేట్ లిమిటెడ్, వారు హెచ్చు బి.ఓ.టి. పిరియడ్నకు టెండరు దాఖలు చేసినందున వారితో నెగోషియేషన్స్ చేయటమైనదనియు నెగోషియేషన్స్ అనంతరము వారికి ఈ దిగువ బి.ఓ.టి. పిరియడ్నకు దొడ్లను నిర్మించుకొని నిర్వహణ చేసుకొను పద్ధతిన కేటాయించుటకున్నూ,

| టాయిలెట్ కాంప్లెక్సు నిర్మాణ ప్రదేశము | మెస్సర్స్ టాయిలెట్స్ అండ్ టాయిలెట్స్ ప్రైవేట్ లిమిటెడ్, న్యూ ఢిల్లీ వారు కోట్ చేసిన బి.ఓ.టి పిరియడ్ | నెగోషియేషన్స్ అనంతరము తగ్గించిన బి.ఓ.టి. పిరియడ్ |
|---|---|---|
| (1) | (2) | (3) |
| అంబేద్కర్ రోడ్డు, సితారా జంక్షన్ రాజు గారి లే-అవుట్ వద్ద | 12 సం.ముల 11 నెలలు | 11 సం.ములు |
| రాజగోపాలాచారి మార్కెట్ ముందు భాగము | 12 సం.ముల 9 నెలలు | 12 సం.ములు |

| (1) | (2) | (3) |
|---|---|---|
| సాంబమూర్తి రోడ్, కొత్త వంతెన వద్ద | 18 సం.ములు | 14 సం.ములు |
| చిట్టి నగర్ మట్టా లాజరస్ మున్సిపల్ స్కూలు ప్రక్కన | 18 సం.ములు | 8 సం.ముల 4 నెలలు |
| కేదారేశ్వర పేట రైతు బజారు ప్రక్కన | 11 సం.ముల 9 నెలలు | 11 సం.ములు |
| అమ్మా కళ్యాణ మండపము వద్ద | 11 సం.ముల 4 నెలలు | 11 సం.ములు |
| నియర్ రమేష్ బాబు హాస్పిటల్ | 9 సం.ముల 4 నెలలు | 9 సం.ములు |

ఈ దిగువ పేర్కొనబడిన శానిటేషన్ వర్కర్స్ వెల్ఫేర్ సొసైటీవారలు తాము నగరపాలక సంస్థకు చెందిన పలు మరుగుదొడ్లను శుభ్రపరచు పనులు చేసేవారమని వారు వారి యొక్క అనుభవము మరియు సాంకేతిక నైపుణ్యము సంబంధించి టెక్నికల్ యింజనీర్ల సహాయముతో టైప్ డిజైన్స్ మరియు నిర్మాణ సమయములో యింజనీరు గైడ్‌లైన్స్ ప్రకారము దొడ్లను నిర్మించగలవారమని మరియు సంఘ సభ్యుల ద్వారా నిర్మాణమునకు అవసరమైన నిధులను సమకూర్చుకొనగలవారమని దొడ్ల నిర్మాణ పనులను అప్పగించవలసినదిగా కోరినందున వారికి ఈ దిగువ ప్రదేశాలలోని దొడ్ల నిర్మాణ పనులు సదరు సంస్థలకు అప్పగించుటకునూ,

| టాయిలెట్ కాంప్లెక్సు నిర్మాణ ప్రదేశము | శానిటేషన్ వర్కర్స్ వెల్ఫేర్ సొసైటీ వారి పేరు | కోట్‌చేసిన బి.ఓ.టి. పిరియడ్ |
|---|---|---|
| కొత్తపేట పాడి స్ట్రీట్ | సాయి శానిటేషన్ సోషల్ సర్వీస్ ఆర్గనైజేషన్ | 10 సం.ములు |
| గణపతిరావు రోడ్డులోని కృష్ణవేణి మార్కెట్టు వద్ద | సాయి శానిటేషన్ సోషల్ సర్వీస్ ఆర్గనైజేషన్ | 9 సం.ములు |
| రాంగోపాల్ స్ట్రీట్, 1 టౌన్ | స్వస్తిక్ శానిటేషన్ వెల్ఫేర్ సొసైటీ | 8 సం.ములు |
| రాణిగారితోట ఉడా పార్కు వద్ద | స్నేహ స్కావెంజర్ వర్కర్స్ వెల్ఫేర్ సర్వీస్ సొసైటీ | 10 సం.ములు |

పై సంస్థలకు మోడరన్ టాయిలెట్స్ నిర్మాణమునకు బిఓ.టి. ప్రాతిపదికన ఈ క్రింది షరతులతో అనుమతించుటకునూ కౌన్సిల్ వారి ఆమోదము కోరుతూ వ్రాసిన ఆఫీసు సూచన చదవడమైనది.

1. 75% టాయిలెట్స్ బయటి గోడలు అడ్వర్‌టైజ్‌మెంటునకు ఉపయోగించుటకు
   25% కార్పోరేషన్ వారికి కేటాయించుటకును

2. ఈ క్రింద తెలిపిన యూజర్ ఛార్జీలు వసూలు చేసుకొనుటకు
   ఎ. యూరినల్స్ ఉపయోగించినందులకు రూ.0.50 పైసలు
   టాయిలెట్స్ ఉపయోగించినందులకు రూ.2.00 లు
   స్నానమునకు ఉపయోగించినందులకు రూ.5.00 లు

3. కరెంటు నీటి ఛార్జీలు, డ్రైనేజి ఛార్జీలు మరియు అడ్వర్‌టైజ్‌మెంటు ఛార్జీలు పై సంస్థలే చెల్లించుకొనవలయును.

(Rc.F2-132261/09)

(కార్పోరేషన్ వారి తీర్మానము నెం.165, తేది: 6-08-2009 నందు వాయిదా వేయడమైనది)

4/177- కౌన్సిల్ వారి తీర్మానము నెం.119, తేది.18-07-2003 మరియు కౌన్సిల్ తీర్మానం నెం.1, తేది.28-04-2005 ద్వారా అసిస్టెంటు కమీషనర్ల ప్రమోషనుకు ఫీడరు కేటగిరి అయిన అకౌంటెంటు / మేనేజరు / అడిషినల్ అకౌంటెంట్ పోస్టులలో పనిచేయుచున్న వ్యక్తులతో తయారు చేయబడిన కౌన్సిలు వారు ఆమోదించిన ప్యానల్‌లోని వారైన శ్రీ యన్.శ్రీరామమూర్తి మరియు శ్రీ యం.జె.బి.పటేల్, అసిస్టెంట్ కమీషనర్లుగా తేది.31-07-2006న పదవీ విరమణ చేసినందున మరియు శ్రీ పి.గోపాలరావు, అసిస్టెంటు కమీషనరుగా పనిచేయుచూ ది.28-02-2005న పదవీ విరమణ చేసినందుననూ, ప్రస్తుతము సదరు మూడు అసిస్టెంటు కమీషనరు పోస్టులు ఖాళీలు ఏర్పడినందున, సదరు పోస్టులనూ భర్తీ చేయుటకు ప్రస్తుతము ఫీడరు కేటగిరి పోస్టులయిన అకౌంటెంటు / మేనేజరు / అడిషినల్ అకౌంటెంటు పోస్టులలో పనిచేయు వ్యక్తులతో అసిస్టెంటు కమీషనరు పోస్టులను భర్తీ చేయవలసిన అవసరమువున్నది.

ప్రస్తుతము విజయవాడ నగరపాలక సంస్థలో 3 అసిస్టెంటు కమీషనరు పోస్టులు ఖాళీగా వున్నవి. కౌన్సిలు వారి తీర్మానము నెం.355, తేది.24-11-2006 నందు శ్రీ బి.వి.యస్.నాగరాజు, అకౌంటెంటుగా పనిచేయుచున్న కౌన్సిల్ వారిచే ఆమోదించిబడిన ప్యానల్ గవర్నమెంటు వారికి అసిస్టెంటు కమీషనరు పోస్టును భర్తీచేయుటకు కొరకు పంపడమైనది.

ప్రస్తుతము మరియొక అసిస్టెంటు కమీషనరు పోస్టు ఖాళీని పూర్తిచేయుటకుగాను ఈ క్రింది ప్యానల్‌ను తయారుచేయడమైనది.

| వ.నెం. | ఉద్యోగి పేరు | హోదా |
|---|---|---|
| 1 | శ్రీమతి బి.లలితాంబ | అడిషనల్ అకౌంటెంటు (ప్రస్తుతము వర్కింగు ఎరెంజిమెంట్సుపై అసిస్టెంటు కమీషనరు-2 యిన్‌ఛార్జిగా పనిచేయుచున్నారు) |

శ్రీమతి బి.లలితాంబ, అడిషినల్ అకౌంటెంటు తేది.31-12-2009న వయోపరిమితిపై పదవీ విరమణ చేయుచున్నారు. అందుచే శ్రీమతి బిలలితాంబ, అడిషినల్ అకౌంటెంటును ప్రస్తుతము ఖాళీగా వున్న అసిస్టెంటు కమీషనరు పోస్టులోనికి ప్రమోషనుపై నియమించుటకునూ మరియు సదరు ఖాళీని భర్తీ చేయుటకు ప్రభుత్వము వారి అనుమతిని కోరుటకునూ ఆమోదము కోరుచూ కౌన్సిల్ వారి ముందుంచిన ఆఫీసు సూచనను చదవడమైనది.

(ఆర్.సి.సి1-5788/1993)

5/178- కె.జె.గుప్తా మున్సిపల్ ఎంప్లాయీస్ కాలనీ వెల్‌ఫేర్ అసోసియేషన్ వారు తమ కాలనీలోని కళ్యాణమండమునకు పడమర భాగములో వున్న వాచ్‌మెన్ క్వార్టర్ మరియు టాయిలెట్ బ్లాకు ఉన్నట్లుగాను దాని స్థానములో పాత కట్టడమును తొలిగించి 20' -0" X 20' -0" కొలతలు గల ఆర్.సి.సి. బిల్డింగు గ్రౌండు ఫ్లోరు + మొదటి అంతస్తును నిర్మించి వాచ్‌మెన్ క్వార్టర్ మరియు రీడింగు రూముగా ఉపయోగించుకొనుటకు ఈ క్రింది షరతులకు లోబడి అనుమతి కొరకు కౌన్సిల్ వారి ముందుంచిన ఆఫీసు సూచన చదవడమైనది.

(1) నిర్మాణము పూర్తి అయిన పిదప బిల్డింగులోని గ్రౌండు ఫ్లోరు మరియు వాచ్‌మెన్ క్వార్టరును మున్సిపల్ కార్పోరేషన్ వారికి అప్పగించవలసియున్నది.

(2) బిల్డింగులోని మొదటి అంతస్తును ఆఫీసు మరియు రీడింగు రూమ్‌గా వాడుకొనుటకుకు అసోసియేషన్ వారికి మాత్రమే అనుమతించబడును.

(3) కాలనీ యొక్క అసోసియేషన్ వారు పాత కొలతల ప్రకారము అదే స్థానములో గ్రౌండు లెవెల్‌కు సమాంతరముగా టాయిలెట్‌లు తిరిగి నిర్మించవలసియున్నది.

(4) మొత్తము నిర్మాణము యింజనీరింగు సెక్షన్ వారి పర్యవేక్షణలో జరుగవలెను.

(5) నిర్మించిన భవనముపై కాలనీ అసోసియేషన్ వారికి ఏ విధమైన హక్కు ఉండదు. వారు సదరు భవనమును వాడుకొనుటకు మాత్రమే అనుమతించబడును.

(6) నూతనముగా నిర్మించబడు మొదటి అంతస్తునకు ఎలక్ట్రిసిటీ సర్వీసు కనెక్షన్‌ను విడిగా సొసైటీ వారు వారి సొంత ఖర్చులపై తీసుకొనవలయును.

(ఆర్.సి.జి6-100309/2009)

6/179- కృష్ణలంకలో ఏ.పి.ఎస్.ఆర్.ఎమ్.మున్సిపల్ హై స్కూలు కాంపౌండు ఎన్.టి.ఎస్. నెం.337/1-Aలో గల 2,024 చ.గ.ల స్థలమును మిషనరీస్ ఆఫ్ ఛారిటీస్ అను ధార్మిక సంస్థకు ఒక గజమునకు రూ.0.01 పైసా చొప్పున ది.04-11-1980 నుండి 25 సంవత్సరములకు గాను ఆఫీసు ఉత్తర్వులు ఆర్.సి.జి5-20664/1980, తేది.25-11-1980 ప్రకారము లీజుకు యివ్వడమైనది. దరిమిలా ప్రభుత్వము వారు సదరు లీజును వారి ఉత్తర్వులు జి.ఓ.ఎమ్.ఎస్.నెం.1338 ఎమ్.ఏ., తేది.19-12-1981 నందు నగరపాలక సంస్థ చర్యలను రాటిఫై చేసియున్నారు. ఆ విధముగా లీజు ప్రకారము మిషనరీస్ ఆఫ్ ఛారిటీస్ వారు అద్దె చెల్లించుచున్నారు. సదరు లీజు కాలము ది03-11-2005 నాటికి ముగిసియున్నది.

తదుపరి మిషనరీస్ ఆఫ్ ఛారిటీస్ వారు ది.13-07-2004 గల అర్జీలో లీజు కాలమును మరొక 25 సంవత్సరములు పొడిగించవలసినదిగా కోరినారు. మిషనరీస్ ఆఫ్ ఛారిటీస్ వారు సదరు స్థలము నందలి గ్రౌండు ఫ్లోరు, ఫస్ట్ ఫ్లోరు బిల్డింగులో అనాధలు, మానసిక వైకల్యం గల వారిని చేర్చుకొని వారికి ఉచిత భోజన వసతి, గృహ వసతి మొదలగు సౌకర్యములు కల్పించి వారిని ఆదుకొనుచున్నారు. కనుక, మిషనరీస్ ఆఫ్ ఛారిటీస్ వారు ఔదార్యంతో ప్రజల ఉపయోగార్థమై పిల్లలకు చేయుచున్న సేవను గుర్తించి సదరు 2024 చదరపు గజముల స్థలము లీజును ది.04-11-2005 నుండి చ.గ. ఒక్కింటికి నెలకు రూ.0.50పైసల చొప్పున మొత్తం 2024 చ.గ.లకు నెలకు రూ.1,012/-లు చొప్పున సంవత్సరమునకు రూ.12,144/-లుగా అద్దె నిర్ణయించి 25 సంవత్సరములకు లీజును ప్రభుత్వము వారి అనుమతికి లోబడి పొడిగించుటకు కౌన్సిల్ వారి నిర్ణయము కోరుచూ వుంచిన ఆఫీసు సూచన చదవడమైనది. (ఆర్.సి.జి2-37893/2004)

7/180- శ్రీ గోగుల రమణా రావు గారు, 54వ డివిజన్ కార్పోరేటర్ గారు 54వ డివిజన్ అజిత్‌సింగ్ నగర్‌లో నూజివీడు రోడ్డు ప్రక్కన వున్న O.D.A. కాలనీ ఇళ్ళకు (వడ్డెర కాలనీలోని 130 ఇళ్ళకు) పట్టా రిజిస్ట్రేషన్ ఛార్జీలు ఎలాట్ చేసిన వారికి గజమునకు రూ.5/-లు చొప్పున నాన్-ఎలాటీకి గజమునకు రూ.10/-లు చొప్పున రిజిస్ట్రేషన్ సౌకర్యం కల్పించవలసినదిగా కోరివున్నారు.

ఇందుపై తెలియజేయునది, గతంలో కౌన్సిల్ వారు నెం.533, ది8-2-07 గల తీర్మానంలో వడ్డెర కాలనీ మరియు ఇతర కాలనీలలోని ప్లాటుల రిజిస్ట్రేషన్‌కు ఈ క్రింది విధముగా చెల్లించు పద్ధతిపై రిజిష్టర్ చేయుటకు తీర్మానం ఆమోదించి వున్నారు.

1. 100 చ.గజముల వరకు ఎలాటీలు ప్రభుత్వ రిజిస్ట్రేషన్ విలువపై 3 శాతం, నాన్-ఎలాటీలు 8 శాతం చెల్లించుట.
2. 200 చ.గజముల వరకు ఎలాటీలు ప్రభుత్వ రిజిస్ట్రేషన్ విలువపై 10 శాతం, నాన్-ఎలాటీలు 20 శాతం చెల్లించుట.

ఇందుపై ప్రభుత్వం వారు తమ మెమో నెం.14160 / K2 / 2007-4, ది4-2-08లో వడ్డెర కాలనీ మరియు ఇతర కాలనీలలోని ప్లాటుల రిజిస్ట్రేషన్స్‌పై ఆక్రమణదారులను ప్రత్యామ్నాయంగా మున్సిపల్ / ప్రభుత్వ స్థలములలో పునరావాసం కల్పించినప్పుడు మున్సిపల్

కమీషనర్ నిర్ణయించిన రేటు ఆక్రమణదారు నుండి వసూలు చేసి రెగ్యులరైజ్ చేయుటకు అభ్యంతరం లేదని తెలిపివున్నారు.

ఇందుపై తెలియచేయునది, వడ్డెర కాలనీలోని ది.3-4-08 నాటికి బేసిక్ రిజిస్ట్రేషన్ విలువ చ.గజములకు రూ.5,250/-లు, దీని ప్రకారం ప్లాటు గల ఎలాటీలు రూ.158/-లు చ.గజమునకు, నాన్-ఎలాటీలు రూ.420/-లు చ.గజమునకు చెల్లించవలసివున్నది.

శ్రీ గోగుల రమణా రావు గారు, 54వ డివిజన్ కార్పొరేటర్ గారు ఎలాటీకి రూ.5/-లు చ.గజమునకు, నాన్-ఎలాటీకి రూ.10/-లు చ.గజముపై రిజిష్టర్ చేయవలసినదిగా కోరివున్నారు. వడ్డెర కాలనీ కూడా అజిత్‌సింగ్ నగర్ లే-అవుట్‌లోని పార్ట్ అయివున్నది. అజిత్‌సింగ్ నగర్‌లోని ప్లాటులను గతంలోని కౌన్సిల్ తీర్మానము నెం.105, ది27-7-98 ప్రకారం ఎలాటీకి రూ.5/-లు చ.గజమునకు, నాన్ ఎలాటీకి రూ.10/-లు చ.గజమునకు రిజిస్ట్రేషన్ చేయబడుచున్నవి.

అయితే కౌన్సిల్ వారు తమ తీర్మానము నెం.533, ది8-2-07 ప్రకారం 100 చ.గజముల వరకు ఎలాటీలు రిజిస్ట్రేషన్ విలువలో 3 శాతం, నాన్-ఎలాటీలు 8 శాతం మరియు 200 చ.గజముల వరకు ఎలాటీలు 10 శాతం, నాన్-ఎలాటీలు 20 శాతం చొప్పున చెల్లించు పద్ధతిపై రిజిస్ట్రేషన్‌కు తీర్మానం ఆమోదించివున్నారు.

కావున దీన్నిపై ఒక నిర్ణయం తీసుకొనుటకు కౌన్సిల్ వారి ముందుంచుచూ వ్రాయబడిన ఆఫీసు నోటు చదవడమైనది. (ఆర్.సి.జి1-61771 / 06) .

8/181- కౌన్సిల్ వారు ది.24-10-2008 నెం.294 గల తమ తీర్మానంలో విజయవాడ నగరపాలక సంస్థ వారు భవానీపురం ఆర్.ఎస్.నెం.24/4లో శ్రీ లక్కిరెడ్డి చెన్నారెడ్డి గారికి చెందిన 100 చ.గల స్థలము నులకపేట నందు లింకు రోడ్డు వేయుటకు తీసుకున్నందున ప్రత్యామ్నాయంగా పాయకాపురం, N.S.C బోస్ నగర్ ఎల్.పి.నెం.1/88 లోని ప్లాటు నెం.2103 వరియు 2104లలోని మొత్తం 80 చ.గల స్థలము దరఖాస్తుదారునికి కేటాయించుటకు ప్రతిపాదన ఆమోదించివున్నారు.

ఇందుపై దరఖాస్తుదారు శ్రీ లక్కిరెడ్డి చెన్నారెడ్డి గారు నగరపాలక సంస్థ వారు తీసుకున్న తన స్థలము పూర్తిగా రోడ్డు వేయుట వలన మరియు స్థలము విలువ ఎక్కువ అని మరియు తాను అర్థికంగా బలహీనంగా వున్నందున ఇల్లు నిర్మించుకొనలేనని, బలహీన వర్గాల వారికి కేటాయించుచున్న ఇంటిని ఇప్పించవలసినదిగా కోరివున్నారు.

ఇందుపై తెలియచేయునది, దరఖాస్తుదారు శ్రీ లక్కిరెడ్డి చెన్నారెడ్డి గారు విజయవాడ నగరపాలక సంస్థ ఇచ్చిన స్థలము విలువ ప్రభుత్వ రిజిస్ట్రేషన్ ప్రకారం చగ రూ.6,000/-లుగా మొత్తం రూ.6.00 లక్షల విలువ కలిగినది. కావున కుందావారి కండ్రిక, N.S.C. బోస్ నగర్‌లోని 336 మరియు 1746 గల ఇండ్లతో కూడిన ప్లాట్స్‌ను గతంలో కౌన్సిల్ ఆమోదించిన N.S.C. బోస్ నగర్ ఎల్.పి.నెం.1/88 లోని ప్లాట్ నెం.2103 మరియు 2104కి ప్రత్యామ్నాయంగా కేటాయించుటకు సదరు రెండు ప్లాటుల విలువ రూ.3.00 లక్షలు వున్నందున మిగిలిన రూ.3.00 లక్షల విలువకు గాను 50 చ.గల T.D.R. బాండ్ జారీచేయుటకు నిర్ణయించడమైనది.

కావున నులకపేట నుండి రోడ్డు వేయుటకు శ్రీ లక్కిరెడ్డి చెన్నారెడ్డి గారి నుండి తీసుకున్న 100 చ.గల స్థలమునకు ప్రత్యామ్నాయంగా N.S.C. బోస్ నగర్ ఎల్.పి. నెం.1/88లోని ప్లాటు నెం.2103 మరియు 2104కు బదులుగా N.S.C. బోస్ నగర్‌లోని ఇండ్లతో కూడిన ప్లాట్లు నెం.336 మరియు 1746 (విలువ రూ.3.00 లక్షలు) కేటాయించుటకు మరియు మిగిలిన విలువకు (రూ.3.00 లక్షలు) సరిపడు 50 చ.గలకు T.D.R. బాండ్ జారీ చేయుటకు కౌన్సిల్ వారి నిర్ణయం కోరుతూ వుంచిన ఆఫీసు సూచన చదవడమైనది.
(ఆర్.సి.జి1-100236/2008)

9/182- జి.ఓ.నెం.94, తేది: 1-7-2003 నందు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం ప్రతి సంవత్సరం జూన్ మాసం నుండి అమలులో వచ్చు విధముగా స్టాండర్డ్ షెడ్యూలు ఆఫ్ రేట్స్ నిర్ణయించవలసినదిగా ఉత్తర్వులు జారీ చేసి యున్నారు. అందుపై బోర్డు ఆఫ్ చీఫ్ ఇంజినీర్సు వారు ది.14-07-2009న సమావేశమై 2009 -10 సంవత్సరమునకు కావలసిన కామన్ స్టాండర్డ్ షెడ్యూలు రేట్లను అన్ని ఇంజినీరింగ్ డిపార్టుమెంటులకు వర్తించు విధముగా నిర్ణయించినారు. బోర్డు ఆఫ్ చీఫ్ ఇంజినీర్సు వారు ప్రొసీడింగ్స్ నెం.ENC / IW / P&M / EE3 / DEE10 / AE / 13305 / 2009 / Vol-26, Dt.24-07-2009 నందు 2009 -10 సంవత్సరమునకు సంబంధించిన రేట్లు అన్ని ప్రభుత్వ కార్యాలయములకు విడుదల చేసినారు.

2009-10 సంవత్సరము కామన్ స్టాండర్డ్ షెడ్యూలు రేట్లను కౌన్సిల్ వారి ముందుంచుచూ సదరు రేట్లను విజయవాడ నగరపాలక సంస్థ తయారుచేయు అంచనాలలో అమలుపరచుటకు కౌన్సిల్ వారి ముందుంచిన ఆఫీసు సూచన చదవటమైనది.
(ఆర్.సి.సిఇ.-137909 / 2008).

10/183- శ్రీమతి కోగంటి విమల కుమారి, 13వ డివిజన్ కార్పొరేటర్ గారు తమ ప్రతిపాదనలో టిక్కిల్ రోడ్డును అభివృద్ధి చేసిన విజయవాడ నగరపాలక సంస్థ కమీషనరుగా గతంలో పని చేసిన శ్రీ నటరాజన్ గుల్జార్ గారి పేరును సదరు రోడ్డుకు నామకరణం చేయవలసినదిగా ప్రతిపాదించివున్నారు.

ఇందుపై ట్రాఫిక్ మరియు స్పోర్ట్సు ప్రత్యేక కమిటీ వారు తమ తీర్మానము నెం.12/13, ది.18-8-09లో ప్రతిపాదన ఆమోదించివున్నారు.

కావున టిక్కిల్ రోడ్డు మధర్ థెరిస్సా జంక్షన్ నుండి మహాత్మా గాంధీ రోడ్డు వరకు గల రోడ్డునకు నటరాజన్ గుల్జార్ రోడ్డుగా నామకరణం చేయుటకు కౌన్సిల్ వారి నిర్ణయం కోరుతూ వుంచిన ఆఫీసు నోటు చదవడమైనది. (Rc.G7-147887 / 09).

11/184- శ్రీ ఉమ్మడిశెట్టి బహదూర్, 14వ డివిజన్ కార్పొరేటర్, కృష్ణలంక, బాలాజీనగర్, గాజుల వెంకటేశ్వరరావు వీధిలో గల 12 గృహముల వారికి యింటి పట్టాలు మంజూరు చేయవలసినదిగా కౌన్సిల్ వారి ముందు పెట్టిన ప్రతిపాదనపై కౌన్సిల్ వారు వారి తీర్మానము నెం.24, తేది.27-06-2009 నందు ఆఫీసు వారి రిమార్కులు కోరియున్నారు. దరిమిలా ఈ విషయమును పరిశీలించడమైనది. సదరు ప్రతిపాదిత స్థలమును సర్వే రికార్డుల ప్రకారము భూమిపై తనిఖీ చేయడమైనది. సదరు స్థలము పటమట గ్రామములో ఆర్.ఎస్.నెం.38/1A నందు భాగమై వున్నది. ఈ ఆర్.ఎస్.నెంబరు స్థల విస్తీర్ణము 0.89 సెంట్లుగాను, ప్రయివేటు స్థలముగాను మరియు సదరు స్థలము శ్రీ యేర్నేని రాధాకృష్ణబాబుకు చెందిన స్థలముగాను గుర్తించడమైనది. కనుక, ఈ స్థలము ప్రయివేటు స్థలమై యున్నందున సదరు స్థలమునకు పట్టాలు యిచ్చు ప్రశ్న ఉత్పన్నము కాదని తెలుపుతూ తగు సమాచార నిమిత్తము కౌన్సిల్ వారి ముందు ఉంచడమైనది.
(ఆర్.సి.జి2-143077/2009)

12/185- శ్రీ ఉమ్మడిశెట్టి బహదూర్, 14వ డివిజన్ కార్పొరేటర్ తన డివిజన్‌లో చలపాటి సీతారామయ్యా నగర్‌లోని బందరు కాలువకట్ట దక్షిణ భాగములోని ఆక్రమణలకు యింటి పట్టాలు మంజూరు చేయవలసినదినగా కౌన్సిల్ వారి ముందు పెట్టిన ప్రతిపాదనపై కౌన్సిల్ వారు వారి తీర్మానము నెం.25, తేది.27-06-2009 నందు ఆఫీసు వారి రిమార్కులు కోరియున్నారు. దరిమిలా ఈ విషయమును పరిశీలించడమైనది. సదరు ప్రతిపాదిత స్థలమును సర్వే రికార్డుల ప్రకారము భూమిపై తనిఖీ చేయడమైనది. సదరు స్థలము పటమట గ్రామములో ఆర్.ఎస్.నెం.50/2 నందు భాగమై ఉన్నది. ఈ స్థలము ప్రయివేటు స్థలముగాను దీనికి పట్టాదారుగా చాగంటిపాటి పాపాయి పేరు

ఆర్.ఎస్.ఆర్. దాఖలా నమోదై యున్నది. కనుక, ఈ స్థలము ప్రయివేటు స్థలమై యున్నందున సదరు స్థలమునకు పట్టాలు యిచ్చు ప్రశ్న ఉత్పన్నము కాదని తెలుపుతూ తగు సమాచార నిమిత్తము కౌన్సిల్ వారి ముందు ఉంచడమైనది. (ఆర్.సి.జి2-143078/2009)

13/186- శ్రీమతి కోనేరు రమాదేవి, 9వ డివిజన్ కార్పోరేటర్ పటమట ఏరియాలో షుమారు 80 మాంసము విక్రయించు షాపులు కలవనియు వీరందరూ తమ మేకలను గానీ, గొర్రెలను గానీ కబేళాకు తీసుకువెళ్లుటకు 16 కిలోమీటర్ల దూరము వెళ్లవలసి వచ్చుచున్నదని తెలుపుచూ పటమట ప్రాంతములో ఒక కబేళాను కట్టించవలసినదిగా కౌన్సిల్ వారి ముందు పెట్టిన ప్రతిపాదనపై, కౌన్సిల్ వారు తమ తీర్మానము నెం.284, తేది: 23-8-2008 నందు ఆఫీసు వారి రిమార్కులు కోరియున్నారు. దరిమిలా ఈ విషయమును పరిశీలించడమైనది. సదరు ప్రతిపాదనలో కోరినట్లు కబేళాను పటమట ప్రాంతములో నిర్మించుటకు పటమట ప్రాంతములో ఏ విధమైన ప్రభుత్వ మరియు మునిసిపల్ ఖాళీ స్థలములు లేవని తెలుపుతూ తగు సమాచారము నిమిత్తము కౌన్సిల్ వారి ముందు ఉంచడమైనది. (Rc.G2-146921 / 09).

<u>శ్రీ దోనేపూడి శంకర్, 49వ వార్డు మెంబర్ గారి ప్రతిపాదనలు</u>:-

14/187-నగరంలో రైల్వే స్థలాలలో వేలాది మంది సుమారు 40-50 సంవత్సరములుగా నివాసమేర్పచుకొని కాపురముంటున్నవారు ఉన్నారు. ఇటీవల కాలంలో తరచూ రైల్వే వారు వచ్చి ఆయా ప్రాంతాలలో నివాసముంటున్న ప్రజలను తరలిస్తామని భయభ్రాంతులను చేస్తున్నారు. నగరపాలక సంస్థ హౌసింగ్ నిర్మాణం కోసం వందలాది ఎకరాలను నగర శివారు ప్రాంతాలలో సేకరించడానికి పూనుకొంటున్నది. ఈ నేపథ్యంలో నగరంలో రైల్వే ఆక్రమిత స్థలాలలో పక్కా గృహాలు మరియు నివాసమేర్పచుకొని నివాసముంటున్న వారి పట్ల కూడా వారి స్థలాలను క్రమబద్దీకరణకు పూనుకోవలసియున్నది. నగరపాలక సంస్థ చొరవ తీసికొని రైల్వే ఆక్రమిత స్థలాలలో నివాసముంటున్న వారి స్థలాల క్రమబద్దీకరణకు చర్యలు తీసుకోవలసినదిగా రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరుతూ నగరపాలక సంస్థ సత్వరమే చర్యలు చేపట్టవలసినదిగా కోరుతూ ప్రతిపాదించడమైనది.

15/188- నగరంలో వాల్మీకి అంబేద్కర్ ఆవాస యోజనా పథకం (వాంబే) క్రింద సింగ్ నగర్ వాంబే కాలనీ, మరియు న్యూ రాజరాజేశ్వరీ పేటలో హౌసింగ్ కార్పోరేషన్ ద్వారా ఇండ్లు నిర్మించి కాలువగట్లు తదితర ప్రాంతాల నుండి తరలించిన వారికి ఆ ఇండ్లను కేటాయించారు. లబ్ధిదారులపై ఇటీవల కాలంలో బ్యాంకు వారి వత్తిడి పెరిగి, జిల్లా కలెక్టర్ అవసరమైతే "రెవిన్యూ రికవరీ యాక్టు"ను ప్రయోగించి బ్యాంకు రుణం కట్టని వారి వారి ఇండ్లను జప్తు చేస్తామని లబ్ధిదారులను బెదిరించుట జరిగింది. లబ్ధిదారులు తీవ్ర ఆందోళనకు గురైన నేపథ్యంలో వాంబే కాలనీ లబ్దిదారులకు వడ్డీతోపాటు రుణాలు మాఫీ చేయవలసినదిగా రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరుతూ ప్రతిపాదించడమైనది.

16/189- నగరపాలక సంస్థ ఉద్యోగ, కార్మికులకు చట్టబద్ధంగా, ప్రభుత్వ గైడ్‌లైన్స్ ప్రకారం ఇ.ఎస్.ఐ. తదితర సౌకర్యములు అమలుకు చర్యలు తీసుకోవలసినదిగా కోరుతూ తీర్మానించడమైనది.

17/190-రైల్వే శాఖకు గతంలో సత్యనారాణపురం రైల్వే ట్రాకు తొలగింపు సందర్భములో వాంబే కాలనీలోని (డిస్నీ ల్యాండ్) 26 ఎకరాల స్థలాన్ని నగరపాలక సంస్థ రైల్వే శాఖకు కట్టబెట్టడం జరిగింది. ఇటీవలి కాలములో రైల్వే శాఖ తమ స్థలాలలో ఉంటున్న ఆక్రమితదారులను తరలింపు పేరుతొ భయభ్రాంతులను చేస్తున్నారు. నగరపాలక సంస్థ హౌసింగ్ నిర్మాణం కోసం నగర శివారు ప్రాంతాలలో స్థల సేకరణ కోసం ప్రయత్నాలు చేస్తున్న నేపథ్యంలో అత్యంత విలువైన, నగరంలో ఉన్నటువంటి రైల్వే వారికి ఇచ్చిన 26 ఎకరాలను రైల్వే శాఖ అనుమతితో ఉచితంగా సేకరించి, రేల్వే స్థలాలలో నివాసముంటున్న ఆక్రమితదారులను పునరావాసానికై J.N.N.U.R.M. హౌసింగ్ స్కీము క్రింద యుద్ధ ప్రాతిపదికన 26 ఎకరాలలో ఇండ్లు కట్టించేందుకుగాను తగు నిర్ణయము చేయవలసినదిగా కోరుతూ ప్రతిపాదించడమైనది.

శ్రీమతి పెన్మెత్స దుర్గా భవాని, 53వ వార్డు మెంబర్ గారి ప్రతిపాదనలు-

18/191- నగరములో అప్రకటితంగా కరెంట్ కోత విధించటం వలన ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ప్రజావసరాలు తీర్చడానికి సరిపడా విద్యుత్ సప్లై జరుగనందు వలన వోల్టేజ్ సమస్యలు తలెత్తుతున్నాయి. ప్రజల ఇబ్బందులను దృష్టిలో వుంచుకొని అప్రకటిత విద్యుత్ కోతను విధించరాదని, సక్రమంగా విద్యుత్‌ను సప్లై చేయాలనీ, అవసరమైనచోట్ల విద్యుత్ సబ్-స్టేషన్స్ ఏర్పాటు చేయగలందులకు ప్రభుత్వం తక్షణ చర్యలు తీసుకోవాలని కోరుతూ ప్రతిపాదన.

19/192- డ్వాక్రా, పొదుపు సంఘాల మహిళలందరికీ తెల్ల రేషన్ కార్డుతో నిమిత్తం లేకుండా "అభయ హస్తం" పథకం వర్తించేలా ప్రభుత్వం తగు చర్యలు తీసుకోవాలని కోరుతూ ప్రతిపాదన.

శ్రీ గోగుల రమణారావు, 54వ వార్డు మెంబర్ గారి ప్రతిపాదన-

20/193- అజిత్‌సింగ్ నగర్ ఇందిరానాయక్ నగర్ దగ్గర బుడమేరు లాకులు రిపేరు చేయించాలి. మరియు బుడమేరు కట్టను త్రవ్వి ప్రైవేట్ వ్యక్తులు తీసుకువెళ్ళుచున్నారు. కనుక వెంటనే తగిన చర్యలు తీసుకొనగలరని ప్రతిపాదించుచున్నాను.

శ్రీ ఉమ్మడిశెట్టి బహదూర్,14వ వార్డు మెంబర్ గారి ప్రతిపాదనలు:-

21/194- వృద్ధాప్య, వితంతు, వికలాంగుల పెన్షన్లు మంజూరు చేసే ప్రక్రియను విజయవాడ నగరపాలక సంస్థ వారే నిర్వహించే విధంగా తగు చర్యలు తీసుకోవలసినదిగా ప్రతిపాదించడమైనది.

22/195- విజయవాడ నగరంలో ఉన్న అన్ని డివిజన్లలో గత కొన్ని సంవత్సరాలుగా నిరుద్యోగులయిన మహిళా పట్టభద్రులు స్వయం సహాయక సంఘాల ఏర్పాటు, లింకేజీలకు సహకరించుట, యిలా అన్ని విషయాలలో సేవలందించిన నిరుద్యోగ మహిళలను సి.ఓ.లుగా నియమించే విధంగా కమీషనరు గారిని తగు చర్యలు తీసుకొనవలసినదిగా ప్రతిపాదించడమైనది.

23/196- 14వ డివిజన్‌లోని రామలింగేశ్వర నగర్ బందరు కాలువకట్ట రోడ్డును వెడల్పు చేయరాదని అక్కడ నివేశ గృహముల వారికి నష్టం కలిగించే విధంగా ఎలాంటి చర్యలు తీసుకోరాదని ప్రతిపాదించడమైనది.

శ్రీ జి.కోటేశ్వర రావు, 29వ వార్డు మెంబర్ గారి ప్రతిపాదన-

24/197- 2009-2010వ సం.ములో మన నగరపాలక సంస్థ బడ్జెట్‌లో ఎస్.సి. సంక్షేమానికి కేటాయించిన 15% నిధుల నుండి ఎస్‌సి. వర్గానికి చెంది కుల వృత్తి చేసుకుంటున్న చెర్మ కార్మికులకు తమ వృత్తి కొనసాగించే వారికి వీలుగా ఏలూరు లాకుల సెంటర్ నుండి పాత ప్రభుత్వ ఆసుపత్రి వరకు గల ఏలూరు కాల్వ ఒడ్డు ప్రాంతములో కాని, ప్రభుత్వ ఆసుపత్రి వెనుక రైవస్ కాలువ ఒడ్డున గల ఖాళీ స్థలములో కానీ, లేదా అలంకార్ థియేటర్ ఎదురు కాల్వ ఒడ్డు నుండి డూండీ క్యాంటీన్ వరకు గల ఖాళీ ప్రాంతంలో లేదా సీతన్నపేట గేటు వద్ద నుంచి సత్యన్నారాయణపురం స్టేషన్ వరకు గల హైవే రోడ్డు ప్రక్కన ఖాళీ ప్రాంతంలో ఎక్కడైనా నగరపాలక సంస్థ షాపింగ్ కాంప్లెక్స్ నిర్మించి చెప్పుల తయారీ కార్మికులకు నామమాత్రపు అద్దెతో ఇవ్వవలసినదిగా కోరుతూ ప్రతిపాదన.

శ్రీ మహదేవు ఆప్పాజీరావు, 38వ వార్డు మెంబర్ గారి ప్రతిపాదన-

25/198- నగరంలో పాత బస్తీ ప్రాంతములో ఉన్న ముఖ్యమైన అవుట్ ఫాల్ డ్రైన్ అయిన గాంధీ హిల్ అవుట్ ఫాల్ డ్రైన్‌ను ఆధునీకరించుటకు చర్యలు మరియు BRP రోడ్డు లేదా నెహ్రూ రోడ్డుల మీదుగా కృష్ణా కెనాల్‌లోకి డైవర్షన్ Storm Water Drain నిర్మించుటకు తగు చర్యలు మరియు పాత బస్తీ ప్రాంతము మరలా జలమయము కాకుండా ఉండుటకు శాశ్వత ప్రాతిపదికన చర్యలు చేపట్టవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

శ్రీమతి పెమ్మెత్స దుర్గా భవాని, 53వ వార్డు మెంబర్ గారి ప్రతిపాదనలు-

26/199- నగరపాలక సంస్థలో పనిచేయుచున్న డ్వాక్వా, C.M.E.Y., గ్రూపు సభ్యులందరికీ పిఫ్., మరియు ఇ.యస్.ఐ. సౌకర్యం కలుగజేయగలందులకు తక్షణ చర్యలు తీసుకోవలసిందిగా ప్రతిపాదన.

27/200- రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన, వివిధ సంక్షేమ పథకాల కోసం దరఖాస్తు చేసుకున్న, అర్హులైన లబ్దిదారులకు ఆయా పథకాలు త్వరితగతిన అందేలా సత్వర చర్యలు తీసుకోవలసినదిగా కోరుతూ ప్రతిపాదన.

శ్రీమతి పిల్లి లక్ష్మీతులసి, 45వ వార్డు మెంబర్ గారి ప్రతిపాదనలు-

28/201- విజయవాడ నగరపాలక సంస్థ పరిధిలో ఇంటింటికీ సర్వేచేసి బిసి. కులస్థులు జనాభా సెన్సస్ తీయవలసినదిగా కౌన్సిల్‌ను కోరుతూ ప్రతిపాదించడమైనది.

29/202- నగర కార్పోరేషన్ పరిధిలో బి.టి.రోడ్లు, సి.సి.రోడ్లు. యు.జి.డి. పనులు మరియు పలు నిర్మాణములు జరుగుతూ ఉంటవి. కార్పోరేషన్ ఇంజనీరింగ్ అధికార్ల పర్యవేక్షణలో కాంట్రాక్టర్లు ఈ నిర్మాణ పనులు చేస్తూ ఉంటారు. డివిజన్ ప్రజా ప్రతినిధిగా నిర్మాణ పనులు సక్రమంగా నిర్మిస్తున్నారా లేక పనులలో నాణ్యత లోపిస్తుందా తెలుసుకోవాలంటే టెక్నికల్‌గా చాలా మంది కార్పోరేటర్లకు అనుభవం లేక పనులు పరిశీలించలేకపోవుచున్నారు. కావున భవిష్యత్తులో ప్రతి టరమ్ కొత్తగా ఎన్నికయిన కార్పోరేటర్లందరికీ ఇంజనీరింగ్ అధికారులచే నిర్మాణ పనులలో "అవగాహన వర్క్‌షాప్" ఏర్పాటు చేయవలసినదిగా కౌన్సిల్‌ను కోరుచూ ప్రతిపాదించటమైనది.

30/203- 2009న జరిగిన అసెంబ్లీ, పార్లమెంట్ ఎలక్షన్ల ముందు ఓటరు గుర్తింపు కార్డులు జారీ చేశారు. ఎలక్షన్ నోటిఫికేషన్ రావడం వలన నగరంలోని ఓటర్లు అందరికీ ఓటు గుర్తింపు కార్డులు అందలేదు. కావున ఫొటో దిగి గుర్తింపు కార్డు రాని ఓటరుకు ఓటు గుర్తింపు కార్డులు జారీ చెయ్యడానికి చర్యలు తీసుకోవలసినదిగా కౌన్సిల్‌ను కోరుచూ ప్రతిపాదించడమైనది.

శ్రీ మహాదేవు అప్పాజీరావు, 38వ వార్డు మెంబరు గారి ప్రతిపాదనలు-

31/204- BRTS (జవహర్‌లాల్ నెహ్రూ) రోడ్డును కేదారేశ్వరిపేట నుండి ఎర్రకట్ట వంతెన ( వంతెన పడమర వైపు, 1 టౌన్ వైపునకు) వైపునకు పాత బస్తీను అనుసంధానము చేస్తూ రైల్వే లైనుల మేదుగా ఫ్లై ఓవర్లు నిర్మించుటకు తగు చర్యలు తీసుకొనవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

32/205- భవానీపురం హెడ్ వాటర్ వర్క్సు యొక్క ప్రహరీ గోడ పాడైపోయినందువలన వెంటనే ప్రహరీ గోడ పటిష్టతకు వెంటనే తగు చర్యలు తీసుకోవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

శ్రీ దోనేపూడి శంకర్, 49వ వార్డు మెంబరు గారి ప్రతిపాదనలు-

33/206- కృష్ణవేణి - రుద్రవేణియై కృష్ణానదీ పరీవాహక ప్రాంతమైన విజయవాడ నగరంలో 8 డివిజన్లు తీవ్రమైన వరద ముంపుకు గురిగావటం జరిగింది. విజయవాడ నగరపాలక సంస్థ అధికారిక అంచనాల ప్రకారం 146 కోట్లు నష్టాన్ని చవిచూసింది. అసలే ఆర్థిక భారంతో కొట్టుమిట్టాడుతూ సంక్షోభంలో ఉన్న విజయవాడ నగరపాలక సంస్థపై " మూలిగే నక్కపై తాటికాయ పడ్డట్టు" గా ఇది అదనపు భారమవుతుంది. ప్రభుత్వం తక్షణమే ఆదుకోవలసిన అవసరముంది. రాష్ట్ర ప్రభుత్వం 150 కోట్ల రూపాయలను వరద సహాయక ప్రత్యేక గ్రాంటు క్రింద నగరపాలక సంస్థకు మంజూరు చేయాలని కోరుతూ ప్రతిపాదించడమైనది.

34/207- నగరంలో 8 డివిజన్లలో వరదముంపుకు గురై, కృష్ణానది వరదలవల్ల దెబ్బతిన్న కరకట్టల పటిష్టతకు తగు చర్యలు తీసుకొనవలసిందిగా కోరుచున్నాను. పాడైపోయిన రోడ్లు, మంచినీటి సరఫరా మెరుగుదలకు తగు చర్యలు తీసుకోవలసినదిగా కోరుచున్నాను.

శ్రీ యాదల శ్రీనివాసరావు, 44వ వార్డు మెంబరు గారి ప్రతిపాదనలు-

35/208- స్థానిక 44వ డివిజన్‌లోని మానేపల్లి వారి వీధి పూర్తిగా పాడైపోయినది. కారణం వై వే ట్రాఫిక్ మొత్తం భగత్ సింగ్ రోడ్డు నుండి మానేపల్లి వారి వీధి గుండా వెళ్ళడం వలన రోడ్డు పూర్తిగా పాడైపోయి డ్రైనేజీ లైన్లు, మ్యాన్‌హోల్స్ కూడా పాడైపోయినవి. కావున మానేపల్లి వారి వీధిని సిమెంటు రోడ్డుగా వేయవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

36/209- 44వ డివిజన్, కాకరపర్తి వారి వీధి 20 సంవత్సరాల క్రితం వేసిన రోడ్డు అవ్వడం వలన ప్రస్తుతం కృంగిపోయి వర్షం వచ్చిన ప్రతిసారి రోజుల తరబడి నీరు నిలువ వుండి పాదచారులకు, స్థానికులకు తీవ్ర ఇబ్బంది కలుగుచున్నది. కావున సదరు కాకరపర్తివారి వీధిని సిమెంటు రోడ్డుగా వేయవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

37/210- వర్షం వచ్చిన సందర్భంలో 44వ డివిజన్‌లో జాగర్లమూడి వారి వీధి, మల్లిక్ వీధి, అడవి శేషగిరిరావు వీధి, మానేపల్లి వారి వీధి, గుడ్లూరి వారి వీధి ప్రక్కన రోడ్డు ఉత్తర భాగాన నీరు రోజుల తరబడి ఆగిపోవడం జరుగుచున్నది. దీని వలన స్థానికులు, పాదచారులు ఇబ్బంది పడుచున్నారు. సదరు రోడ్ల వద్ద సంప్‌లు ఏర్పాటు చేసి డ్రైనేజీలోనికి పోవునట్లు ఏర్పాటు చేయాలని ప్రతిపాదించడమైనది.

38/211- 44వ డివిజన్‌లోని రోడ్లలో వై బరన్స్ వున్న చోట వాటిని తొలగించవలసినదిగా ప్రతిపాదించడమైనది. వీటి వలన వర్షం నీరు రోడ్లపై నిలిచిపోవుచున్నది.

శ్రీ బోయి సత్యబాబు, 37వ వార్డు మెంబరు గారి ప్రతిపాదన-

39-212- విజయవాడ వన్ టౌన్ ప్రాంతమును వరద ముంపు నుండి నివారించుటకు శాశ్వత చర్యలు వెంటనే చేపట్టవలసినదిగా కోరుతూ ప్రతిపాదించడమైనది.

శ్రీమతి పెన్మెత్స దుర్గాభవాని, 53వ వార్డు మెంబరు గారి ప్రతిపాదనలు-

40/213- రామకృష్ణాపురం, దేవినగర్, గద్దే వెంకట్రామయ్య నగర్ ప్రాంతాలు బుడమేరు వరద ముంపుకు గురికాకుండా కరకట్టను నిర్మించి రివిట్‌మెంట్ చేయగలందులకు తగిన చర్యలు తీసుకోవలసిందిగా కోరుతూ ప్రతిపాదించుచున్నాను.

41/214- ప్లాస్టిక్ వాడకం వలన నగరంలో జరుగుతున్న అనర్థాలను దృష్టిలో వుంచుకొని నగరంలో ప్లాస్టిక్ వాడకాన్ని అరికట్టేందుకు తగిన చర్యలు తీసుకోవలసిందిగా కోరుతూ ప్రతిపాదించుచున్నాను.

శ్రీ అబ్దుల్ ఖాదర్, 27వ వార్డు మెంబరు గారి ప్రతిపాదన-

42/215- భవానీపురం ప్రాంతం వరదముంపుకు గురి కాకుండా కరకట్టను పునరుద్ధరింపజేయుటకు తక్షణమే చర్యలు చేపట్టవలసినదిగా కోరుతూ ప్రతిపాదించడమైనది.

శ్రీ దోనేపూడి శంకర్, 49వ వార్డు మెంబరు గారి ప్రతిపాదన-

43/216- పాత బస్తీ ముంపు నివారణకు తగు చర్యలు తీసుకొనవలసినదిగా కోరుచున్నాను.

శ్రీ మీసాల రాజేశ్వర రావు, 48వ వార్డు మెంబరు గారి ప్రతిపాదన-

44/217- స్థానిక 48వ డివిజన్ నుండి గతములో కార్పోరేటర్‌గా ఎన్నుకొనబడి డిప్యూటీ మేయరుగా పలు సేవలు అందించిన కీ.శే. మీసాల రాజారావు గారి పేరును ప్రైజరుపేట మరియు సీతన్న పేటల మధ్య ఏలూరు కాల్వపై నిర్మించుచున్న నాలుగు లైన్ల వంతెనకు కీశే. మీసాల రాజారావు బ్రిడ్జిగా నామకరణము చేయవలసినదిగా కోరుచూ ప్రతిపాదించుచున్నాను.

శ్రీ దోనేపూడి శంకర్, 49వ వార్డు మెంబరు గారి ప్రతిపాదన-

45/218- విజయవాడ నగరం తరచూ బుడమేరు మరియు కృష్ణా నది వరద తాకిడికి గురై ముంపు ప్రమాదానికి లోనవుతూ ఉన్న నేపథ్యంలో ప్రకృతి వైపరీత్యాల నిధి క్రింద నగరపాలక సంస్థ సహాయక కార్యక్రమాలు నిర్వహించేందుకుగాను కార్పస్ ఫండు తరహాలో కార్పోరేషన్ పునరావాస నిధి (కార్పోరేషన్ రిలీఫ్ ఫండు) ని ఏర్పాటు చేసేందుకు తగు చర్యలు తీసికొనవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

శ్రీమతి కాజా సరోజ, 19వ వార్డు మెంబరు గారి ప్రతిపాదన-

46/219- 19వ డివిజన్ నందు వివిధ రోడ్ల ప్రక్క సైడు కాలువలు సక్రమంగా లేకపోవడం వలన వర్షం నీరు పల్లముగా ఉన్న రోడ్లపై నిల్వ ఉండి స్థానిక ప్రజలు, ప్రయాణీకులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొనుచున్నారు. గోవిందరాజులు నాయుడు వీధి, నర్సింహనాయుడు వీధి, బోయపాటి రోడ్డు, కాళేశ్వర రావు రోడ్డులలో సైడు కాలువల నిర్మాణం చేపట్టుటకు తగు చర్యలు గైకొనవలసినదిగా కోరుతూ ప్రతిపాదించడమైనది.

శ్రీమతి చెన్నూరి సుభాషిణి, 36వ వార్డు మెంబరు గారి ప్రతిపాదన-

47/220- విజయవాడ నగరంలో రికార్డు కాబడిన డ్వాక్రా పొదుపు సంఘాల వారికి నగర శివారు ప్రాంత ప్రజల పొదుపు సంఘాల వారికి పూర్తి సమాచారం లేకపోవడం వలన అభయ హస్తం పథకం నందు లబ్దిదారులుగా తమ పేరు నమోదు చేయబడలేదు. కావున అభయ హస్తం పథకంలో రిజిష్టరు చేయుటకు డ్వాక్రా మహిళా పొదుపొ సంఘాల వారికి 31 డిసెంబరు, 2009 వరకు నమోదు కాలము కేటాయించి, యుసి.డి.విభాగం ద్వారా అన్ని సంఘాల వారి వద్దకు సమాచారం, ప్రచారం వెళ్ళునట్లు పేర్లు నమోdదు కొరకు తగిన సిబ్బందిని నియమిస్తూ తగు చర్యలు చేపట్టవలసినదిగా కోరుతూ ప్రతిపాదించడమైనది.

శ్రీ కాశీనాథ్ దోనేపూడి, 23వ వార్డు మెంబరు గారి ప్రతిపాదనలు-

48/221- కృష్ణా నదికి వరద ప్రవాహం విపరీతంగా రావడం వలన నదీ పరివాహక ప్రాంతాలలో ఉన్న వివిధ డివిజన్లలో కరకట్ట ప్రక్కన ఉన్న మంచినీటి బోర్లు పూర్తిగా పాడై డిఫంక్ట్ అయినవి. కావున స్థానిక ప్రజల ఇబ్బందులరీత్యా డిఫంక్ట్ ఆయిన బోర్లు స్థానంలో నూతనంగా మంచినీటి బోరింగ్ పంపులు యుద్ద ప్రాతిపదికన వేయుటకు తగు చర్యలు చేపట్టవలసినదిగా కోరుతూ ప్రతిపాదించడమైనది.

49/222- కృష్ణా నదికి వరదలు రావడం వలన నగరములోని వివిధ డివిజన్ల రోడ్లు, సైడు డ్రైయిన్లు, మెట్లు పాడై స్థానిక ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొనుచున్నారు. కావున కృష్ణా నదీ పరివాహక ప్రాంత డివిజన్లలో పాడైన రోడ్లు, సైడు డ్రైయిన్లు, మెట్ల రిపేర్లకు యుద్ద ప్రాతిపదికన వేయుటకు తగు చర్యలు చేపట్టవలసినదిగా కోరుతూ ప్రతిపాదించడమైనది.

సెక్రటరీ,
విజయవాడ నగరపాలక సంస్థ.

అందరు వార్డు మెంబర్లకు మరియు ఎక్స్-అఫిషియో మెంబర్లకు.

నకలు:-స్థాయీ సంఘ ఛైర్‌పర్సన్ మరియు మేయరు గారికి,
,, డిప్యూటీ మేయరు గారికి,
,, కో-ఆప్టెడ్ మెంబర్లకు,
,, కమీషనరు గారికి మరియు అదనపు కమీషనరు (జనరల్) గారికి,
,, ఎగ్జామినర్ గారికి మరియు అందరు అధికారులకు,
,, అందరు సూపరింటెండెంటులకు,
,, నోటీసు బోర్డునకు.

దీ.30-10-2009 శుక్రవారము ఉదయం గం.10.30 ని.లకు జరుగు
సాధారణ సర్వ సభ్య సమావేశమునకు కమీషనరు గారిచే ప్రవేశపెట్టబడిన అదనపు అంశములు
***

50/223- అక్టోబరు, 2009 నందు కృష్ణా నదికి వచ్చిన వరద కారణముగా విజయవాడ నగరము నందలి లోతట్టు ప్రాంతములు, పల్లపు ప్రాంతములు జలమయము కాగా ఆ ప్రాంతముల యందు నివాసమున్న ప్రజలను పునరావాస కేంద్రములకు తరలించుట విధితమే. ఈ సందర్భముగా వరద బాధితులను ఆదుకొను నిమిత్తము విజయవాడ నగరపాలక సంస్థకు సహకరించనభిలషించిన దాతలు విరాళములు ఇచ్చుచున్నందున సదరు విరాళములను చెక్కు రూపములో గాని, లేదా డ్రాఫ్టు రూపుములో గాని స్వీకరించి జనరల్ ఫండ్‌కు జమచేసి పునరావాస సహాయ కార్యక్రమములకు ఖర్చు పెట్టుటకుగాను కౌన్సిల్ వారి ముందు నిర్ణయము కొరకు వుంచిన ఆఫీసు సూచన చదవడమైనది. (Rc.B8-30785 / 05).

51/224- ప్రభుత్వము జారీ చేసిన జి.ఓ.యం.యస్. నెం.265, ది.26-10-2009లో రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులు మరియు మున్సిపల్ కార్పోరేషను ఉద్యోగులకు కరువు భత్యము 51.810% నుండి 60.288% వరకు పెంచుతూ ది.01-07-2009 నుండి 31-10-2009 వరకు ప్రావిడెంటు ఫండు ఖాతాలో జమ చేయుటకు మరియు 01-11-2009 నుండి జీతముతోపాటు చెల్లించుటకు సంబంధించిన జి.ఓ. ను రికార్డు చేయు నిమిత్తముగా వుంచడమైనది.
(ఆర్.సి.సి1-11643/05) .

విజయవాడ నగరపాలక సంస్థకు అనువర్తించబడిన 1955 హైదరాబాద్ మునిసిపల్
కార్పోరేషన్ చట్టములోని సెక్షన్-88 (జె) ననుసరించి సప్లిమెంటరీ ఎజెండాలోని
అదనపు అంశములు
***

శ్రీ చిగురుపాటి బాబూరావు, 55వ వార్డు మెంబర్ గారి ప్రతిపాదనలు:-

52/225- గుణదలలో ఏలూరు కాలువ, రైవస్ కాలువలపై ఉన్న వంతెనలపై వాహనాల రాకపోకలకు అడ్డుగా గడ్డర్లు ఏర్పాటు చేయడం వలన అంబులెన్స్‌లు, 104 వాహనాలు, స్కూలు వాహనాలు తదితర అత్యవసర వాహనాలు రాకపోకలకు ఆటంకం కలుగడంతో స్థానిక ప్రజలు మరియు చుట్టు ప్రక్కల గ్రామాల ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుచున్నందున, ఆ గడ్డర్లు తొలగించి, చిన్న, మద్య తరహా వాహనాల రాకపోకలకు అవకాశం కల్పించవలసినదిగా కోరుతూ ప్రతిపాదించడమైనది.

53/226- విజయవాడ బృంధావన్ కాలనీలోని నగరపాలక సంస్థకు చెందిన 1532 చ.గజాల స్థలంలో కౌన్సిల్ తీర్మానాలకు భిన్నంగా పబ్లిక్ ప్రైవేట్ పార్టనర్‌షిప్ (P.P.P) ప్రాతిపదికన ప్రైవేట్ సంస్థల అపార్టుమెంట్ల నిర్మాణాన్ని ప్రారంభించడం సరికాదని పేర్కొంటూ, తక్షణమే అక్రమ కట్టడాల నిర్మాణాలుఆపి, ఆ స్థలాన్ని నగరపాలక సంస్థ స్వాధీనం చేసుకోవాలని కోరుతూ ప్రతిపాదించడమైనది.

శ్రీమతి కొప్పరపు శ్రీదేవి, 59వ వార్డు మెంబర్ గారి ప్రతిపాదనలు:-

54/227- విజయవాడ నేతాజీ సుభాష్ చంద్రబోస్ నగర్ (కుందావారి కండ్రిక కాలనీ) 59వ డివిజన్‌లో నగరపాలక సంస్థచే పునరావాసం కల్పించబడి ప్రజలకి కేటాయించిన యిళ్ళు ఇటీవల వర్షాలకు శ్లాబులు పూర్తిగా పాడై శిధిలావస్థకు చేరినవి. యిళ్ళ నిర్మాణంలో నాణ్యతాలోపాలుండుట వలన శ్లాబుల నుండి వర్షం నీరు కారుచూ అనేక యిళ్ళ శ్లాబులు పడిపోయి ప్రమాదాలు జరుగుచున్నవి. కావున వర్షం నీరు, శ్లాబుల వెంట కారుచున్న యిళ్ళకు ప్రమాదాల నివారణకు అవసరమైన రిపేర్లు నగరపాలక సంస్థ నిధుల ద్వారా చేపట్టాలని మరియు శిధిలావస్థకు చేరి పాడైన యిళ్ళు పున: నిర్మాణాలకు అవసరమైన రుణం, బ్యాంకర్ల ద్వారా లోన్లు మంజూరు త్వరగా చేయుటకు అవసరమైన చర్యలు నగరపాలక సంస్థ చేపట్టాలని కోరుతూ ప్రతిపాదించడమైనది.

55/228- 59వ డివిజన్ నేతాజీ సుభాష్ చంద్రబోస్ నగర్ (కుందావారి కండ్రిక కాలనీ) నందు నగరపాలక సంస్థకు చెందిన డ్రైనేజీ పంపింగ్ స్టేషన్ నందున్న వాటర్ పంపింగ్ మోటార్లు సామర్ధ్యం చాలా తక్కువగా ఉండుట వలన వర్షా కాలం వర్షం నీరు, ప్రజల వాడకం నీరు ప్రవహించునపుడు మోటార్లు పంపింగ్‌లో ఆటంకం ఏర్పడి, డ్రైయిన్లు పొంగి రోడ్లపై నీరు చేరుచున్నది. కావున డ్రైనేజీ పంపింగ్ స్టేషన్‌లో ఉన్న మోటార్లు ఎక్కువ సామర్ధ్యం కల్గిన మోటార్లను ఏర్పాటు చేయుటకు తగు చర్యలు చేపట్టవలసినదిగా కోరుతూ ప్రతిపాదించడమైనది.

శ్రీమతి సుఖమంచి శైలజ, 34వ వార్డు మెంబర్ గారి ప్రతిపాదన:-

56/229- విజయవాడ నగరములో వన్ టౌన్ మరియు టూ టౌన్‌లను కలుపుతూ మరియొక ఫ్లై ఓవర్ బ్రిడ్జిని JNNURM స్కీమ్ క్రింద పాత బస్తీ నుండి ఇప్పుడు ఉన్న రైల్వే ఫుట్ బ్రిడ్జి స్థానములో ఫ్లై ఓవర్ బ్రిడ్జి నిర్మాణాన్ని చేపట్టవలసినదిగా, వన్ టౌన్ పాత పూల మార్కెట్ సెంటర్ నుండి టూ టౌన్ రైల్వే హాస్పిటల్ రోడ్డును కలుపుతూ ఫ్లై ఓవర్ బ్రిడ్జిను నిర్మించవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

శ్రీ చిగురుపాటి బాబూరావు, 55వ వార్డు మెంబర్ గారి ప్రతిపాదనలు:-

57/230- నిబంధనలకు భిన్నంగా అజిత్‌సింగ్ నగర్‌లో చెత్త డంపింగ్ చేయడాన్ని తక్షణమే నిలిపి వేయాలని కోరుతూ ప్రతిపాదించడమైనది.

58/231- వాంబే స్కీములో నిర్మించిన పక్కా గృహాల నిర్మాణానికి ఇచ్చిన రుణాలపై వడ్డీ రద్దు చేస్తామని ప్రభుత్వం ఇచ్చిన హామీని వెంటనే అమలు చేయాలని, ప్రజల ఆర్ధిక స్థితి, ఆర్ధిక మాంధ్యం, పెరిగిన ధరల నేపధ్యంలో పక్కా గృహాల రుణాలను మాఫీ చేయవలసినదిగా ప్రభుత్వాన్ని కోరుతూ ప్రతిపాదించడమైనది.

59/232- కాంట్రాక్టర్లకు తక్షణమే బిల్లులు చెల్లించడం ద్వారా అభివృద్ధి పనులలో జరుగుతున్న జ్యాప్యాన్ని నివారించి త్వరితగతిన పనులు జరిగే విధంగా చర్యలు తీసుకోవలసిందిగా కోరుతూ ప్రతిపాదించడమైనది.

60/233- JNNURM పథకంలో భాగంగా పేదల కొరకు నిర్మిస్తున్న G+3 గృహాలను త్వరగా పూర్తిచేసి లబ్ధిదారులకు కేటాయించవలసిందిగాను, గృహాలలో పూర్తి స్థాయిలో సౌకర్యాలను కల్పించవలసిందిగాను కోరడమైనది.

61/234- భూగర్భ డ్రైనేజీ కనెక్షన్ల కొరకు వసూలుచేసే డొనేషన్, రోడ్ కటింగ్ ఛార్జీలు తదితర ఫీజులను గతంలో కౌన్సిల్ చేసిన తీర్మానాలకు అనుగుణంగా చేయాలని, ప్రత్యేక సందర్భాలలో రిబేట్ ఇచ్చే విషయాలను కౌన్సిల్ నిర్ణయించిన రేట్లను దృష్టిలో ఉంచుకొని తగ్గింపులు చేయాలని కోరడమైనది.

62/235- నగరపాలక సంస్థ వాహనాల ప్రైవేటీకరణ, వినియోగంలో జరుగుతున్న దుబారా, అవకతవకలను అరికట్టుటకు తగు చర్యలు తీసుకోవలసిందిగా కోరడమైనది.

63/236- నగరపాలక సంస్థ ఉద్యోగులు, కార్మికులకు, కాంట్రాక్టు తదితర సిబ్బంది అందరికీ వేతనాలు ప్రతి నెలా సక్రమంగా చెల్లించుటకు చర్యలు తీసుకోవలసినదిగా కోరటమైనది.

శ్రీ బోయి సత్యబాబు, 37వ వార్డు మెంబర్ గారి ప్రతిపాదన:-

64/237- 37వ డివిజన్ నందు మరుపిళ్ళ చిట్టి ఇంగ్లీషు మీడియం ఎలిమెంటరీ స్కూల్‌నకు పక్కా భవన నిర్మాణం పనులు నిలిచిపోయినవి. కావున వెంటనే నిర్మాణం పనులు ప్రారంభించవలసినదిగా కోరుతూ ప్రతిపాదించటమైనది.

శ్రీ కాశీనాథ్ దోనేపూడి, 23వ వార్డు మెంబర్ గారి ప్రతిపాదనలు:-

65/238- కృష్ణానది వరదల సందర్భంగా దెబ్బతిన్న నగరానికి కార్పోరేషన్ అధికార్ల అంచనా మేరకు రూ.146 కోట్లను వరద సహాయక గ్రాంటుగా యిచ్చేందుకు సత్వర చర్యలు చేపట్టాల్సిందిగా రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరుతూ ప్రతిపాదించడమైనది.

66/239- వృద్ధాప్య, వితంతు వికలాంగుల పింఛన్లను మంజూరు చేసే ప్రక్రియను నగరపాలక సంస్థ ద్వారా చేసేందుకు తగు చర్యలు తీసుకోవాల్సిందిగా కోరుతూ ప్రతిపాదించడమైనది.

67/240- డ్వాక్వా, సి.ఎం.ఇ.వై. కార్మికులకు కార్మిక శాఖ నిర్దేశించిన విధంగా పి.ఎఫ్., ఇ.ఎస్.ఐ., సౌకర్యం వర్తించేలా తగు చర్యలు తీసుకొనవలసిందిగా కోరుతూ ప్రతిపాదించడమైనది.

68/241- నగరంలో వీధి లైట్ల నిర్వహణను మెరుగుపర్చేందుకు తగు చర్యలు చేపట్టాల్సిందిగా కోరుతూ ప్రతిపాదించడమైనది.

శ్రీ దోనేపూడి శంకర్, 49వ వార్డు మెంబర్ గారి ప్రతిపాదన:-

69/242- బృందావన్ కాలనీలో (P.P.P) భాగస్వామంతో నిర్మిస్తున్న అపార్ట్‌మెంట్స్ అగ్రిమెంట్‌ను బహిర్గతపరచి, వివరములను కౌన్సిల్ ముందుకు తీసుకురావలసిందిగాను గతములో చేసిన కౌన్సిల్ తీర్మానానికి అనుగుణంగా లేనిచో అగ్రిమెంటును రద్దు చేయాలని కోరుతూ ప్రతిపాదిస్తున్నాను.

శ్రీమతి మల్లికా బేగం, 40వ వార్డు మెంబర్ గారి ప్రతిపాదన:-

70/243-కాళేశ్వరరావు మార్కెట్ మొదటి అంతస్తులోని 186 షాపులు, 4 బ్లాకులకు 2004వ సంవత్సరములో ఆక్షను పిలువగా షుమారు 36 షాపులు మాత్రమే నిండినవి. వాటిలో ఎస్.సి., ఎస్.టి.లు కూడా కలరు. అప్పుడు, ఇప్పుడు కూడా మార్కెట్‌లో కనీస సదుపాయములు లేవు. అందువలన మిగతా షాపులకు పలుమార్లు టెండర్లు పిలిచినా ఎవరూ పాల్గొనలేదు. ఆ మధ్య కాలములో ఎస్.సి., ఎస్.టి.,లకు జి.ఓ. ప్రకారము వారికి గుడ్‌విల్ తిరిగి ఇవ్వడం జరిగినది. కోట్ల రూపాయలు వెచ్చించి నగర నడిబొడ్డున కట్టించిన ఈ భవనము నిరుపయోగమవటమే కాకుండా, అసాంఘిక కార్యకలాపాలకు నిలయముగా మారినది. అప్పటి కమీషనర్ గుల్జార్ గారు, మేయరుగా నేను సదరు కాంప్లెక్సును సందర్శించి, నగర నడిబొడ్డున కట్టించిన ఈ భవనమునకు లీజుదారులు మూడు సంవత్సరములుగా ఎందుకు ముందుకు రావటం లేదని గ్రౌండు ఫ్లోర్‌లో వున్న వ్యాపారస్థులను, చుట్టు ప్రక్కల వ్యాపారస్తులను విచారించగా, వారందరూ తెలియజేసినదేమనగా గుడ్‌విల్ అధికము మరియు చ.అ. ఒక్కింటికి రూ.10/-లు అద్దె అధికముగా వుండుట వలన వ్యాపారస్తులు ముందుకు రావటానికి సాహసించుట లేదు అని తెలిపిరి. ఆ సందర్భములో అప్పటి కమీషనర్ గుల్జార్ గారు ఈ సమస్యను స్థాయీ సంఘం ముందుంచడం జరిగినది. అప్పటి స్థాయీ సంఘం సభ్యులు అందరికీ అందుబాటులో వుండునట్లుగా గుడ్‌విల్‌ను రూ.25,000/-లకున్నూ, అద్దెను చ.అ. ఒక్కింటికి రూ.7/-లకు తగ్గించినారు. అందువలన 4 దఫాలలోపునే మార్కెట్ పై అంతస్తులోని అన్ని షాపులు ఫిల్ ఆవ్వటం జరిగినది.

మొదట 2004వ సంవత్సరములో పాడుకొన్న షాపు యజమానులు ఉదా.ఎఫ్.ఎఫ్.3, 8, 9, 10, 11, 13, 15, 25, 26, 29, 52, 58, 62, 69, 86 తదితరులు అధిక రేటుకు తీసుకొని నష్టపోవుచున్నారని వారికి గుడ్‌విల్ తగ్గింపు అవసరము లేకుండా, అద్దె మాత్రము ఇతర అద్దెదారులతో సమానముగా రూ.10/-ల నుండి రూ.7/-లకు తగ్గించమని పలుమార్లు నా దృష్టికి తేవటం జరిగినది. వారి కోరిక సమంజసముగా వున్నదని నేను మనస్ఫూర్తిగా భావించి, వారికి అద్దెలో రాయితీ కల్పించడానికి ఈ ప్రతిపాదనను కౌన్సిల్ ముందుంచడమైనది.

సెక్రటరీ,
విజయవాడ నగరపాలక సంస్థ.

దివి.30-10-2009 శుక్రవారము ఉదయము గం.10.30 నిమిషములకు జరిగిన
విజయవాడ నగరపాలక సంస్థ సర్వ సభ్య సమావేశపు తీర్మానములు

1. శ్రీమతి ముత్తంశెట్టి వెంకట రత్న బిందు,
మేయరు మరియు సభాధ్యక్షులు.
2. శ్రీ సిరిపురపు ఫిలిప్స్ గ్రిటన్,
డిప్యూటీ మేయరు.
3. శ్రీ వెంకట సత్యనారాయణ
4. శ్రీ ముసునూరు సుబ్బారావు
5. శ్రీ కలపాల అంబేద్కర్
6. శ్రీమతి అన్నే ప్రసన్న
7. శ్రీ చెరుకూరి కృష్ణ కుమార్
8. శ్రీ ఇజ్జాడ అప్పలనాయుడు
9. శ్రీమతి తాడి శకుంతల
10 . శ్రీమతి నల్లూరు ఉషారాణి
11. శ్రీమతి కోనేరు రమాదేవి
12. శ్రీ పొట్లూరి శివ సాయి ప్రసాద్
13. శ్రీ రామాయణపు శ్రీనివాస రావు
14. శ్రీ నడకుదిటి సుబ్బరాజు
15. శ్రీమతి కోగంటి విమల కుమారి
16. శ్రీ ఉమ్మడిశెట్టి బహదూర్
17. శ్రీ బొడ్డు అప్పలనాయుడు
18. శ్రీ దాసరి దాస్ ప్రకాష్
19. శ్రీ మాగంటి వెంకట నరసింహరావు
20. శ్రీమతి ఆఫ్రీన్ సుల్తానా
21. శ్రీ అడపా శేషగిరి
22. శ్రీ కాశీనాథ్ దోనేపూడి
23. శ్రీ కోరాడ రామ్మోహన రావు
24. శ్రీ బుద్దా జగన్నాధం
25. శ్రీ యలకల చలపతి రావు
26. శ్రీ ఖాధర్
27. శ్రీ పత్తి నాగేశ్వర రావు
28. శ్రీ గుమ్మడిదల కోటేశ్వర రావు
29. శ్రీ తాజ్‌నోత్ దాసు
30. శ్రీ ధూళిపూడి వెంకట రమణ బాబు
31. శ్రీమతి కోళ్ళ సుధారాణి
32. శ్రీ షేక్ కరీముల్లా
33. శ్రీమతి సుఖమంచి శైలజ
34. శ్రీమతి చిలకా సలోమీ
35. శ్రీమతి చెన్నూరి సుభాషిణి
36. శ్రీ బోయి సత్యబాబు
37. శ్రీ మహదేవు అప్పాజీ రావు
38. శ్రీ నూకల నాగేశ్వర రావు
39. శ్రీమతి మల్లిక బేగం
40. శ్రీమతి దుట్టా వెంకట మహాలక్ష్మి
41. శ్రీ కునుకు రాజశేఖర్
42. శ్రీమతి వీరమాచినేని లలిత
43. శ్రీ యాదల శ్రీనివాస రావు
44. శ్రీమతి పిల్లి లక్ష్మీ తులసి
45. శ్రీ సామంతపూడి నరసరాజు
46. శ్రీమతి తాడికొండ దుర్గా వెంకట నాగలక్ష్మి
47. శ్రీ మీసాల రాజేశ్వర రావు
48. శ్రీ దోనేపూడి శంకర రావు
49. శ్రీ ఆకుల వెంకట కిరణ్ కుమార్
50. శ్రీ శిష్లా రామలింగ మూర్తి
51. శ్రీ ఎరుబోతు రమణా రావు
52. శ్రీమతి పెన్మెత్స దుర్గా భవాని
53. శ్రీ గోగుల రమణా రావు
54. శ్రీ చిగురుపాటి బాబూరావు
55. శ్రీ బి.హెచ్.యస్.వి. జానారెడ్డి
56. శ్రీమతి వీర్ల వరలక్ష్మి
57. శ్రీమతి మురిపాల సత్యవతి
58. శ్రీమతి కొప్పరపు శ్రీదేవి

ఎక్స్-అఫిషియో సభ్యులు:-

1. శ్రీ మల్లాది విష్ణు,
విజయవాడ సెంట్రల్ నియోజకవర్గ
శాసన సభ్యులు
2. శ్రీ యలమంచలి రవి,
విజయవాడ తూర్పు నియోజకవర్గ
శాసన సభ్యులు
3. శ్రీ వెలంపల్లి శ్రీనివాస రావు
విజయవాడ పశ్చిమ నియోజకవర్గ
శాసన సభ్యులు
4. శ్రీ ఐలాపురం వెంకయ్య,
శాసన మండలి సభ్యులు

కో-ఆప్టెడ్ సభ్యులు:-

1. శ్రీ కోరాడ విజయ కుమార్
2. శ్రీమతి చలపాటి లలితాదేవి
3. శ్రీమతి కడియం చారమ్మ
4. శ్రీ మునీర్ అహ్మద్

సభకు గౌ. మేయరు శ్రీమతి ముత్తంశెట్టి వెంకట రత్న బిందు గారు అధ్యక్షత వహించినారు.

***

సంతాప తీర్మానములు :

1. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు, అఖిలాంధ్ర ప్రజా నాయకుడు, నిత్య కృషీవలుడు, మహిళల సాధికారికతకు, పిల్లల సంక్షేమానికి పేదలు, రైతుల అభ్యున్నతికి జీవితమంతా ధారవోసిన దార్శనికుడు, అభ్యుదయ నాయకుడు డాక్టర్ వై.యస్.రాజశేఖర్ రెడ్డి గారు ది 02-09-2009న అకాల మృతికి వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని వ్యక్తంచేస్తూ ఈ కౌన్సిల్ తీర్మానించడమైనది.
2. ఇటీవల వచ్చిన వరదల వల్ల అకాల మృతి చెందిన వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని వ్యక్తంచేస్తూ ఈ కౌన్సిల్ తీర్మానించడమైనది.
3. విజయవాడ నగరపాలక సంస్థ మాజీ డిప్యూటి మేయర్, దళిత కార్మిక కర్షక నాయకులు మరియు కార్పోరేటర్‌గా సేవలందించిన శ్రీ మీసాల రాజారావు గారు ది 17-10-2009న మృతికి వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని వ్యక్తంచేస్తూ ఈ కౌన్సిల్ తీర్మానించడమైనది.

1/174 - ధృవపర్చడమైనది.

2/175 - ప్రశ్నలు - జవాబులు

మెజారిటీ సభ్యుల ఆమోదముతో ఈ క్రింది మూడు అంశములను ముందుగా చర్చించటమైనది.

మొదటి అంశముగా :

33/206 & 65/238 - ప్రతిపాదన ఆమోదించుచూ, విజయవాడ నగరపాలక సంస్థ అధికారిక అంచనాల ప్రకారం నగర పరిధిలో వరద ముంపు వలన జరిగిన నష్టాన్ని రూ.293 కోట్లుగా అంచనాలు తయారుచేసి మేయరు గారు మరియు కమీషనర్ గారు కేంద్ర పరిశీలన బృంధానికి తెలియచేసి సత్వరమే నిధులు మంజూరు చేయవలసినదిగా కోరియున్నారు.

40/213 & 42/215 - ఆమోదిస్తూ, ఇరిగేషన్ డిపార్టుమెంట్ వారిని తగు చర్యలు తీసుకోవలసినదిగా కోరుచూ తీర్మానించడమైనది.

48/221 - ప్రతిపాదన ఆమోదించడమైనది.

49/222 - ప్రతిపాదన ఆమోదించడమైనది.

రెండవ అంశముగా :

25/198, 39/212 & 43/216 - పాతబస్తీ ప్రాంతం జలమయం కాకుండా ఉండుటకు ప్రస్తుతం గాంధీ హిల్ వద్ద మరియు నైనవరం వద్ద గల అవుట్‌ఫాల్ డ్రైయిన్‌లలో సిల్ట్‌ను తొలగించి ఆధునీకరణ చేయవలసినదిగా తీర్మానించుచూ, ప్రత్యామ్నాయ ఏర్పాట్లు కోసం నియమించిన కన్‌సల్‌టెంట్ వారి యొక్క రిపోర్టును త్వరితగతిన వచ్చునట్లు తగు చర్యలు తీసుకొనవలసినదిగా కమీషనర్ గారిని కోరుచూ తీర్మానించడమైనది.

పై అంశములందు T.D.P., C.P.I., C.P.I.(M), పార్టీల సభ్యులు, ఇండిపెండెంట్ సభ్యుడు శ్రీ మహదేవు అప్పాజీరావు మరియు ప్రజా రాజ్యం పార్టీ M.L.A., గార్లు తమ నిరసనను తెలియజేస్తూ సభ నుండి వాకౌట్ చేసినారు.

మూడవ అంశముగా :

53/226 & - 69/242 తీర్మానము నెం.376, తేది: 29-12-2008, ప్రభుత్వం జారీ చేసిన మెమో నెం.3952/K2/2007ను రికార్డు చేస్తూ తీర్మానం చేసినందున ప్రస్తుతం ఈ అంశంపై మరియొక తీర్మానం అవసరం లేదని భావిస్తూ తిరస్కరించడమైనది.

పై అంశము నందు C.P.I., C.P.I.(M), మరియు T.D.P., పార్టీల సభ్యులు తమ నిరసనను తెలియజేస్తూ సభ నుండి వాకౌట్ చేసినారు.

మెజారిటీ సభ్యుల ఆమోదముతో సభను ది.31-10-2009 శనివారము ఉదయం గం.11.00లకు వాయిదా వేసినట్లు సభాధ్యక్షులవారైన గౌరవ మేయరు గారు ప్రకటించినారు.

***

వాయిదా అనంతరము ది.31-10-2009 శనివారము ఉదయం గం.11.00లకు కొనసాగించిన సాధారణ సర్వ సభ్య సమావేశమునకు హాజరైన సభ్యులు

1. శ్రీమతి ముత్తంశెట్టి వెంకట రత్న బిందు, మేయరు మరియు సభాధ్యక్షులు.
2. శ్రీ సిరిపురపు ఫిలిప్స్ గ్రిటన్, డిప్యూటీ మేయరు.
3. శ్రీ వెంకట సత్యనారాయణ
4. శ్రీ ముసునూరు సుబ్బారావు
5. శ్రీ కలపాల అంబేద్కర్
6. శ్రీమతి అన్నే ప్రసన్న
7. శ్రీ చెరుకూరి కృష్ణ కుమార్
8. శ్రీమతి తాడి శకుంతల
9. శ్రీమతి నల్లూరు ఉషారాణి
10. శ్రీమతి కోనేరు రమాదేవి
11. శ్రీ పొట్లూరి శివ సాయి ప్రసాద్
12. శ్రీ రామాయణపు శ్రీనివాస రావు
13. శ్రీ నడకుదిటి సుబ్బరాజు
14. శ్రీమతి కోగంటి విమల కుమారి
15. శ్రీ ఉమ్మడిశెట్టి బహదూర్
16. శ్రీ బొడ్డు అప్పలనాయుడు
17. శ్రీ దాసరి దాస్ ప్రకాష్
18. శ్రీమతి ఆఫ్రీన్ సుల్తానా
19. శ్రీ కాశీనాధ్ దోనేపూడి
20. శ్రీ కోరాడ రామ్మోహన రావు
21. శ్రీ బుద్దా జగన్నాధం
22. శ్రీ ఖాధర్
23. శ్రీ పత్తి నాగేశ్వర రావు
24. శ్రీ గుమ్మడిదల కోటేశ్వర రావు
25. శ్రీ తాజ్‌నోత్ దాసు
26. శ్రీ ధూళిపూడి వెంకట రమణ బాబు
27. శ్రీ షేక్ కరీముల్లా
28. శ్రీమతి సుఖమంచి శైలజ
29. శ్రీమతి చిలకా సలోమి
30. శ్రీమతి చెన్నూరి సుభాషిణి
31. శ్రీ బోయి సత్యబాబు
32. శ్రీ మహదేవు అప్పాజీ రావు
33. శ్రీ నూకల నాగేశ్వర రావు
34. శ్రీమతి మల్లిక బేగం
35. శ్రీ కునుకు రాజశేఖర్
36. శ్రీ యాదల శ్రీనివాస రావు
37. శ్రీ సామంతపూడి నరసరాజు
38. శ్రీ మీసాల రాజేశ్వర రావు
39. శ్రీ దోనేపూడి శంకర రావు
40. శ్రీ ఆకుల వెంకట కిరణ్ కుమార్
41. శ్రీ శిష్లా రామలింగ మూర్తి
42. శ్రీ ఎరుబోతు రమణా రావు
43. శ్రీ గోగుల రమణా రావు
44. శ్రీ చిగురుపాటి బాబూరావు
45. శ్రీ బి.హెచ్.యస్.వి. జానారెడ్డి
46. శ్రీమతి వీర్ల వరలక్ష్మి
47. శ్రీమతి మురిపాల సత్యవతి
48. శ్రీమతి కొప్పరపు శ్రీదేవి

కో-ఆప్టెడ్ సభ్యులు:-

1. శ్రీమతి కడియం చారమ్మ
2. శ్రీ మునీర్ అహ్మద్

సభకు గౌ. మేయరు శ్రీమతి ముత్తంశెట్టి వెంకట రత్న బిందు గారు అధ్యక్షత వహించినారు.

***

3/176 - ఆఫీసు సూచన ఆమోదించుచూ, సదరు నిర్మాణమునకు సంబంధించిన స్ట్రక్చరల్ డిజైన్ రూపొందించి సదరు డిజైన్ ప్రకారం పనులను కార్పోరేషన్ ఇంజనీర్ల పర్యవేక్షణలో జరుపవలసినదిగానూ, యూరినల్స్ ఉపయోగం ఉచితంగానూ, టాయిలెట్స్ ఉపయోగం రూ.2/- లుగాను, స్నానముల ఉపయోగమునకు రూ.3/- లుగాను నిర్ణయిస్తూ తీర్మానించడమైనది.

4/177 - ఆఫీసు సూచన ఆమోదించడమైనది.

5/178 - ఆఫీసు సూచన ఆమోదించడమైనది.

6/179 - ఆఫీసు సూచన ఆమోదించడమైనది.

7/180 - ప్రస్తుతం సింగ్‌నగర్‌లో ప్లాటుల రిజిస్ట్రేషన్ నిమిత్తం వసూలు చేయుచున్న రేట్ల ప్రకారం వడ్డెర కాలనీవాసులకు రిజిస్ట్రేషన్ సౌకర్యం కల్పించుటకు నిర్ణయిస్తూ తీర్మానించడమైనది.

8/181 - ది.24-10-2008 నాటి కౌన్సిల్ తీర్మానం నెం.294 ప్రకారం అమలు పరచవలసినదిగా నిర్ణయిస్తూ తీర్మానించడమైనది.

9/182 - రికార్డు చేయడమైనది.

10/183 - ట్రాఫిక్ మరియు స్పోర్ట్స్ కమిటీ వారి తీర్మానం ఆమోదించడమైనది.

11/184 - రికార్డు చేయడమైనది.

12/185 - రికార్డు చేయడమైనది.

13/186 - వాయిదా వేయడమైనది.

14/187 - కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు తగు చర్యలు తీసుకోవలసినదిగా కోరుతూ తీర్మానించడమైనది.

15/188 - తగు చర్యలు తీసుకోవలసినదిగా రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరుచూ తీర్మానించడమైనది.

16/189 - తగు చర్యలు తీసుకోవలసినదిగా కమీషనర్ గారిని కోరుచూ తీర్మానించడమైనది.

17/190 - కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు తగు చర్యలు తీసుకోవలసినదిగా కోరుతూ తీర్మానించడమైనది.

18/191 - ప్రతిపాదన ఆమోదించుచూ A.P. ట్రాన్స్‌కో వారి దృష్టికి తీసుకొని వెళ్లవలసినదిగా తీర్మానించడమైనది.

19/192 - ప్రతిపాదన ఆమోదించడమైనది.

20/193 - ఆమోదిస్తూ, ఇరిగేషన్ డిపార్టుమెంటు వారి దృష్టికి తీసుకొని వెళ్లవలసినదిగా తీర్మానించడమైనది.

21/194 & 66/239 - ఆమోదిస్తూ, ప్రభుత్వం దృష్టికి తీసుకొని వెళ్లవలసినదిగా కోరుచూ తీర్మానించడమైనది.

22/195 - ప్రతిపాదన ఆమోదించడమైనది.

23/196 - ఆఫీసు వారి రిమార్కులు కోరుతూ తీర్మానించడమైనది.

24/197 - ఆఫీసు వారి రిమార్కులు కోరుతూ తీర్మానించడమైనది.

26/199 - ప్రతిపాదన ఆమోదించడమైనది.

27/200 - ప్రతిపాదన ఆమోదించడమైనది.

28/201 - ఆఫీసు వారి రిమార్కులు కోరుతూ తీర్మానించడమైనది.

29/202 - ప్రతిపాదన ఆమోదించడమైనది.

30/203 - ప్రతిపాదన ఆమోదించడమైనది.

31/204 - ఆఫీసు వారి రిమార్కులు కోరుతూ తీర్మానించడమైనది.

32/205 - ప్రతిపాదన ఆమోదించడమైనది.

34/207 - ఇరిగేషన్ మరియు కార్పోరేషన్ వారిని వెంటనే తగు చర్యలు తీసుకోవలసినదిగా తీర్మానించడమైనది.

35/208 - ప్రతిపాదన ఆమోదించడమైనది.

36/209 - ప్రతిపాదన ఆమోదించడమైనది.

37/210 - ప్రతిపాదన ఆమోదించడమైనది.

38/211 - ప్రతిపాదన ఆమోదించడమైనది.

41/214 - ప్రతిపాదన ఆమోదించడమైనది.

44/217 - ప్రతిపాదన ఆమోదించడమైనది.

45/218 - ఆఫీసు వారి రిమార్కులు కోరుతూ తీర్మానించడమైనది.

46/219 - ప్రతిపాదన ఆమోదించడమైనది.

47/220 - రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరుతూ తీర్మానించడమైనది.

50/223 - ఆఫీసు సూచన ఆమోదించడమైనది.

51/224 - రికార్డు చేయడమైనది.

52/225 - ప్రజా పిర్యాదుల ప్రత్యేక కమిటీకి రిఫర్ చేయడమైనది.

54/227 - ప్రతిపాదన ఆమోదించడమైనది.

55/228 - ప్రతిపాదన ఆమోదించడమైనది.

56/229 - ఆఫీసు వారి రిమార్కులు కోరుతూ తీర్మానించడమైనది.

57/330 - ప్రతిపాదన ఆమోదించడమైనది.

58/231 - ప్రతిపాదన ఆమోదించడమైనది.

59/232 - ప్రతిపాదన ఆమోదించడమైనది.

60/233 - ప్రతిపాదన ఆమోదించడమైనది.

61/234 - ప్రతిపాదన ఆమోదించుచూ కమీషనర్ గారిని తగు చర్యలు తీసుకొనవలసినదిగా తీర్మానించడమైనది.

62/235 - ప్రతిపాదన ఆమోదించడమైనది.

63/236 - ప్రతిపాదన ఆమోదించుచూ కమీషనర్ గారిని తగు చర్యలు తీసుకొనవలసినదిగా తీర్మానించడమైనది.

64/237 - ప్రతిపాదన ఆమోదించుచూ కమీషనర్ గారిని తగు చర్యలు తీసుకొనవలసినదిగా తీర్మానించడమైనది.

67/240 - నిబంధనల ప్రకారం తగు చర్యలు తీసుకొనవలసినదిగా కోరుతూ తీర్మానించడమైనది.

68/241 - ప్రతిపాదన ఆమోదించడమైనది.

70/243 - ప్రతిపాదన ఆమోదించుచూ తీర్మానించడమైనది.

సభాధ్యక్షుల వారైన గౌ. మేయరు గారు రాత్రి గం.7.05 ని.లకు
సభ ముగిసినట్లు ప్రకటించినారు.

సం./- వి.రవీంద్ర,
సెక్రటరీ,
విజయవాడ నగరపాలక సంస్థ.

సం./- యం.వి.రత్నబిందు,
మేయరు మరియు సభాధ్యక్షులు,
విజయవాడ నగరపాలక సంస్థ.

// నకలు //

సె క్ర ట రీ,
విజయవాడ నగరపాలక సంస్థ.